నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 20 జూన్ 2023 | HYDERABAD | పేజీలు : 16
TUESDAY, JUNE 20, 2023 | | PAGES




## బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి ఆహ్వానం

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ ఆహ్వాన పత్రికను సోమవారం సచివాలయంలో సీఎం కేసీఆర్‌కు అందజేస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈవో అన్నపూర్ణ, మాజీ కార్పొరేటర్ శేషు కుమారి, ట్రస్టీలు సుబ్బారావు, సురేశ్ గౌడ్, గిరి యాదవ్, సత్య ప్రభు తదితరులు





తుమ్మలూరు సభలో ప్రజలకు నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్.. సభకు హాజరైన అశేష జనవాహిని

# దారులన్నీ పూల తేరులై

- మహేశ్వరానికి మెడికల్ కాలేజీని మంజూరు చేస్తాం
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో సాగు నీరు
- 65 గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షల చొప్పున నిధులు
- జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలకు చెరో రూ. 25 కోట్లు
- మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లకు చెరో రూ.50 కోట్లు
- తుమ్మలూరు హరితోత్సవ సభలో సీఎం కేసీఆర్ వరాల జల్లు
- మహేశ్వరం వరకు మెట్రో రైలు విస్తరిస్తామని హామీ

సెంటర్ స్ప్రెడ్‌లో..



"తెలంగాణలో దారులన్నీ పూల తేరులైపోయినయి అని కవి అద్భుతంగా రాశారు. దారులు పూల రథాలుగా మారి.. పచ్చని చెట్లు స్వాగతం చెబుతున్నాయి.. తెలంగాణ వీధులన్నీ ఎర్రటి, పసుపు పచ్చని పూలతో అందంగా ఉన్నాయని చెప్పడమంటే.. ఇదంతా ఒట్టిగ జరిగేది కాదు. ఇంతకు ముందున్న సర్పంచులకు హరిత కీర్తి దక్కలేదు. గ్రామాలను పచ్చగ చేసిన కీర్తి ఇప్పుడున్న సర్పంచులకే దక్కింది..ఎంత ఆస్తి ఉన్నా.. ఎంత పెరిగినా పచ్చదనం లేకపోతే వాతావరణం అనుకూలంగా లేకపోతే ఏం చేయలేం.. బతకడానికి అనుకూలమైన పర్యావరణ పరిస్థితులను నిర్మించడం కూడా మన తరం బాధ్యత. హరితహారంతో ఎన్నో అద్భుతాలు జరిగాయి". అని సీఎం కేసీఆర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తుమ్మలూరులో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొన్న ఆయన.. అర్బన్ ఫారెస్ట్ పార్కులో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాపై వరాల జల్లు కురిపించారు.

## అనుమతి లేకుండా మెఫటర్మైన్ సల్ఫేట్

### జిమ్‌లలో అక్రమ విక్రయాలు

- ఇద్దరు అరెస్టు.. 4.32 లక్షల విలువైన 288 ఇంజక్షన్ వైల్స్ స్వాధీనం
- స్టెరాయిడ్ ఇంజక్షన్ల అమ్మకం.. ఒకరి అరెస్టు
- 3 లక్షల విలువైన మందులు స్వాధీనం

9

## హరితోత్సవం

- భాగస్వాములైన ప్రజాప్రతినిధులు విద్యార్థులు, అధికారులు
- గ్రేటర్‌లో 60 దశాబ్ది పార్కులు అందుబాటులోకి
- ఒకే రోజు హెచ్‌ఎండీఏ 1.50 లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ
- లక్ష మొక్కలు నాటిన బల్దియా
- 15 అడుగుల మర్రి చెట్టు ట్రాన్స్‌లోకేషన్
- కొత్వాల్‌గూడ ఎకో హిల్ పార్కులో నాటిన హెచ్‌ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్

3






శేరిలింగంపల్లిలో ఏర్పాటైన తెలంగాణ దశాబ్ది పార్కు

## బడంగ్‌పేట క్రీడా మైదానానికి సిరిపురం యాదయ్య పేరు



బడంగ్‌పేట, జూన్ 19: తెలంగాణ అమరవీరుడికి సముచితమైన గౌరవం దక్కింది. మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థన మేరకు బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా మైదానానికి సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేస్తూ.. మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.